క్లుప్తంగా

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన



మాచర్ల: పర్యావరణ విద్యా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎత్తిపోతల వద్ద 13 ప్రభుత్వ, మూడు ప్రయివేటు పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులకు క్యాంప్ నిర్వహించారు. ఎంఈఓ అల్లి సురేష్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. సైన్స్ ఉపాధ్యాయుడు కేశవరావు అటవీ ప్రాంతంలో సేకరించిన విత్తనాలతో విద్యార్థులతో సీడ్స్ బాల్స్ తయారు చేయించారు. జిల్లా ఎన్‌జీసీ సమన్వయకర్త షేక్ అయేషా సుల్తానా పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



మాచర్ల: గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పోలూరు నరసింహారావు పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 27, 28, 29 వార్డుల్లో పర్యటించారు. చేతి పంపులకు మరమ్మతులు, వీధి దీపాల సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ వెంటనే సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ వేణుబాబుకు సూచించారు. ఆయా వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి'లో శ్రీరామనవమి వేడుకలు

మాచర్ల : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ సదాశివరాజ్, శ్రీధర్ గుప్తా, ఎం.రామకృష్ణ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. విద్యార్థు ప్రత్యేక వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ హనుమంతరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి తపస్సుకాల ప్రత్యేక ప్రార్థనలు

రెంటచింతల: స్థానిక కానుక మాత చర్చి ఆవరణలో ఆదివారం నుంచి రెండు రోజులు తపస్సుకాల ప్రత్యేక ప్రార్థన కూటములు ముత్తంగి ఫాదర్ సిరిల్ బృందం నిర్వహిస్తున్నట్లు చర్చి విచారణ గురువు రె.ఫాదర్ ఏరువ లూర్దుమ రెడ్డి తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈ ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని చెప్పారు. ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళిని పాపముల నుంచి రక్షించుటకు సిలువ మరణం పొందు సమయంలో పడిన శ్రమలను కథోలికులు స్మరించుకోవడమే తపస్సుకాలమన్నారు. భక్తులకు భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గురజాల రూరల్: మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. డ్రాపౌట్స్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జెట్టిపాలెం(రెంటచింతల): మండల పరిధిలోని జెట్టిపాలెం ఏపీ మోడల్ స్కూల్, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి మే 22వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ ప్రిన్సిపల్ కె.పాపయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు పదో తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యూసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 ఫీజు చెల్లించాలని చెప్పారు. పూర్తి వివరాలకు 91829 58496 మొబైల్‌నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

నేడు శ్రీరాముని శోభాయాత్ర

మాచర్ల: శ్రీరామనవమి సందర్భంగా స్థానిక కోదండ రామాలయం నుంచి ఆదివారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ నవమి ప్రత్యేకత గురించి ప్రజలకు తెలియపరచేందుకు భారీ బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిప్పు.. పెను ముప్పు

- ఎండుగడ్డిపై నిప్పు పడితే బుగ్గిపాలు
- ఆకతాయిలు, మందుబాబులతో పొంచి ఉన్న ప్రమాదం
- దాచేపల్లి, మాచవరంలో ప్రమాదాలకు ఆస్కారం



దాచేపల్లిలో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

దాచేపల్లి: వేసవిలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదవశాత్తు జరిగే అగ్నిప్రమాదాల వల్ల ఆస్తి నష్టాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. విలువలైన వస్తువులు, నగలు, నగదు కాలి బూడిదై నష్టం వాటిల్లితోంది. కొంత మంది అకాతాయిలు సిగరేట్లు, బీడీలు తాగి రోడ్డు పక్కనే, ఎండుగడ్డి ఉన్న చోట, గుడిసెలు పక్కన పడేస్తున్నారు. దీంతో అవి రాజుకుని అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా పశువుల దాణా కోసం నిల్వ చేసే ఎండిన గడ్డి, జాడు ఉన్న చోట అగ్నిప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి. వరిగడ్డి వాములున్న చోట నీటిని అందుబాటులో ఉంచాలి.

మందుబాబులతో ముప్పు..

కూటమి ప్రభుత్వం వచ్చాక మద్యం విక్రయాలు విచ్చలవిడిగా పెరిగాయి. మద్యం బెల్ట్ షాపులు విస్తరించాయి. మందు బాబులో బహిరంగ ప్రదేశాల్లో, తోటల్లో మద్యం తాగుతూ..ధూమపానం సేవిస్తుంటారు. సిగరెట్, బీడీ తాగి ఆర్పకుండా పడేస్తున్నారు. దీంతో పొలాలు, తోటల్లో అగ్నిప్రమాదాలకు కారణమవుతున్నాయి. పంటతో పాటు డ్రిప్ కోసం ఉపయోగించే పైపులు, వ్యవసాయ పరికరాలు కూడా కాలిపోతుంటాయి. అలాగే అడవుల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

అందుబాటులో లేని అగ్నిమాపక వాహనం

దాచేపల్లి, మాచవరం మండలాల పరిధిలో అగ్ని ప్రమాదాలు జరిగితే నియంత్రించే అగ్నిమాపక వాహనాలు అందుబాటులో లేవు. దాచేపల్లి మండలం 40 కిలోమీటర్లు, మాచవరం మండలం 30 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇక్కడ అగ్నిప్రమాదాలు జరిగితే పిడుగురాళ్ల నుంచి అగ్నిమాపక వాహనం వచ్చేంత వరకు వేచి చూడాల్సిందే. సుమారుగా 25 కిలోమీటర్ల దూరం నుంచి ఈ వాహనం రావాల్సి ఉంది. ఈ లోపు జరగాల్సిన ఆస్తి నష్టం అధికంగా జరిగే ప్రమాదం ఉంది. అద్దంకి–నార్కెట్‌పల్లి హైవేని అనుకుని ఉన్న దాచేపల్లి మండలానికి ప్రత్యేకంగా అగ్నిమాపక వాహనం కేటాయించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉన్నప్పటికి ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గురజాల నియోజకవర్గ పరిధిలో 20కిపైగా కోల్డ్ స్టోరేజ్‌లు కూడా ఉన్నాయి. లక్షల్లో మిర్చి బస్తాలను ఇక్కడ నిల్వ చేస్తారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు జరిగితే ఇక్కడ పట్టించుకునే నాథుడే లేడు.



శ్రీనగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆహుతి అవుతున్న వరిగడ్డి

భద్రత చర్యలు తీసుకోవాలి



నివాసగృహాలకు దూరంగా వరిగడ్డి వాములు వేయాలి. వాటి నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. ఇంటిలో విద్యుత్ తీగలు తుప్పుపట్టకుండా చూడాలి. గ్యాస్ పైపులు లీకేజీలు లేకుండా సరిచూసుకోవాలి.

– కె.శ్రీనివాసరావు, అగ్నిమాపకశాఖ అధికారి, పిడుగురాళ్ల

మృతుల కుటుంబాలకు పీఆర్కే పరామర్శ

వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడు, మండాది గ్రామాల్లో వైఎస్సార్ సీపీకి చెందిన వారు మృతి చెందడంతో వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఉప్పలపాడుకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు రాజయ్య అల్లుడు శంకర్ మృతదేహానికి నివాళుల్పించారు. మండాది గ్రామానికి చెందిన రామిరెడ్డి లింగారెడ్డి, లక్ష్మమ్మలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మేకల కోటిరెడ్డి, సింగాల వెంకటేశ్వర్లు, నర్ర మల్లయ్య, సింగాల బుగ్గమల్లయ్య, మండాది సర్పంచ్ శీలం సైదారెడ్డి, చిన్నపరెడ్డి చినమల్లారెడ్డి, ఎంపీటీసీ కాంతారావు, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ఉప్పలపాడులో శంకర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీఆర్కే

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

మాచర్ల రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని భైరవునిపాడులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే సుబ్బారెడ్డిపాలెం గ్రామానికి చెందిన సూదినబోయిన నరసింహారావు మాచర్ల నుంచి సుబ్బారెడ్డి పాలెం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భైరవునిపాడు సమీపంలో గుర్తు తెలియని తుపాను వాహనం ఢీ కొని తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు 108 కు సమాచారమందించడంతో క్షతగాత్రుడిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం నర్సరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా నవమి ముందస్తు ఉత్సవాలు

మాచర్ల: పట్టణంలోని శ్రీ కోదండరామాలయంలో శ్రీరామనవమి ముందస్తు ఉత్సవాలను శనివారం నిర్వహించారు. భక్తుల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారు పరశురామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీశైలం రోడ్డులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నాగమయ్య స్వామి ప్రత్యేక పూజలు చేసి, పుట్ట మన్ను తీసుకొచ్చారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా కోదండ రామాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు రామారావు, ప్రధాన కార్యదర్శి కొత్తూరి వెంకట బాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ బచ్చు శ్రీనివాసరావు శ్రీరామనవమి సందర్భంగా పంపిన రూ. 4 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు.

టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



పిడుగురాళ్లరూరల్: క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల డైరెక్టర్ బొల్లా గిరిబాబు అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో ఉన్న తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల్లో రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ముఖ్య అతిథిగా విద్యా సంస్థల డైరెక్టర్ గిరిబాబు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్‌డీ ప్రసాద్ కలిసి క్రీడలను ప్రారంభించారు. నెల్లూరు, ఎన్‌టీఆర్ జిల్లా జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. ప్రిన్సిపల్ నరేష్, టోర్నమెంట్ అబ్జర్వర్ షేక్ హస్సాన్ పాల్గొన్నారు.

మహా సరస్వతికి పండ్లతో ప్రత్యేక అలంకరణ

పిడుగురాళ్ల: పట్టణంలోని నాగుల గుడి దేవస్థానంలో వేంచేసియున్న మహా సరస్వతీ అమ్మవారిని దేవీ వసంత నవరాత్రులలో భాగంగా పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లె నిద్ర

గురజాల డీఎస్పీ జగదీష్

పిడుగురాళ్ల: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గురజాల డీఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. మండలంలోని జూలకల్లు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో శాంతి భద్రతలకు ఎవరూ విఘాతం కలించవద్దని, అందరు శాంతి మార్గంలో కలిసిమెలిసి జీవించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడుగురాళ్ల సీఐ శ్రీరాం వెంకట్రావు, ఎస్ఐలు మోహన్, శివనాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్, పక్కన సీఐ వెంకట్రావు

ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్‌రామ్



అంబేద్కర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళి



విజయపురిసౌత్‌లో జగ్జీవన్ రామ్ జయంతి సభ



గురజాల: జీవీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి

ఘనంగా మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి

గురజాల: సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా, కుల వివక్షను నిర్మూలించి జాతిని ఏకతాటిపై నడిపిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని నగర పంచాయతీ చైర్ పర్సన్ షేక్ బడేజానీ అన్నారు. శనివారం దివంగత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద గల జగ్జీవన్‌రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా బడే జానీ నివాళులర్పించారు. నేలవల్లి బొల్లయ్య, కత్తిచలమరాజు, జాస్తీ ప్రకాశ్, శరమాళ్ల హనుమంతురావు, రాంబాబు, కత్తి ప్రసంగి, షేక్ నాగులుమీరా ఉన్నారు. స్థానిక జీవీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ నాయకులు కర్రా చినకోటేశ్వరరావు, కర్రా ఇస్రాయేలు, చాగంటి సురేష్, కోటా చందు, మోహన్‌గాంధీ, పిచ్చయ్య, కె.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల: పట్టణంలోని లాడ్జి సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎం.మధుబాబు, రమేష్, ఎం.అనిల్‌కుమార్, లక్ష్మీసుధాకర్, కె.పోతురాజు, సునిల్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాచర్ల సుందరరావు, మందా సంతోష్‌రావు, జీవన్, కె.మధు, నాగేశ్వరరావు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మాచర్ల డానియేల్, రూబెన్, ప్రజా సంఘాల నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

విజయపురిసౌత్: విజయపురిసౌత్ మానవ సేవ సహాయ సమితి అధ్యక్షుడు పలుకూరి జోసఫ్ బాబు అంబేద్కర్ సెంటర్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు పాల్గొన్నారు.



గురజాల: జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి

విజయపురిసౌత్: ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఊరే మార్క్, టీడీపీ నాయకుడు డాక్టర్ ఎస్.బసివిరెడ్డి విజయపురిసౌత్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పీటీజీ పాఠశాల ప్రిన్సిపల్ శామ్యూల్ జోబ్, టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, స్థానిక ఎంఎస్పీ అధ్యక్షుడు మీసాల దానియేలు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మధు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: తహసీల్దారు ఎన్.నాగమల్లేశ్వరి రావు స్థానిక కార్యాలయం బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. డీటీ స్రవంతి, ఆర్ఐ కోటేశ్వరావు, వీఆర్ఓలు నాంచారయ్య, నరేష్ పాల్గొన్నారు.

దాచేపల్లి : వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ నారాయణపురంలోని పార్టీ కార్యాలయం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లర్పించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, కొప్పుల సాంబయ్య, వందనపు వెంకట్రామయ్య, దాచేపల్లి సైదారావు, మందపాటి దుర్గారావు, కొమెరబత్తిన విజయ్‌కుమార్, కొలా జంపాలరెడ్డి, జంగాల సింగరయ్య యాదవ్, ముంద్రా శ్రీనివాసరావు, నాళం శ్రీనివాసరావు, మోమిన్ సైదా పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కౌన్సిలర్ కొక్కెర శ్రీను, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, టౌన్ యూత్ ప్రెసిడెంట్ మందా సుధీర్, చల్లగుండ్ల స్వామి, జాషువా, మందా ప్రేమ్‌రాజ్, దేగల యోహాన్, జంగాల బాబు పాల్గొన్నారు.



జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పట్టణంలోని పోలీస్‌స్టేసన్ సెంటర్‌లో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మాదిగ యూత్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ న్యాయవాది ధారా చెనయ్య, బుల్లెట్ మణి, చల్లగుండ్ల స్వామి, మందా జాషువా, మందా ప్రేమ్‌రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, జంగాల బాబు, మాచర్ల వెంకట్, కత్తి చిన్న, యేసుపోగు శ్రీను, దేగల మరియబాబు, మల్లవరపు శేఖరు, తాళ్లూరి సునీల్, ముద్ద ప్రేమ్, చల్లగుండ్ల మహర్షి, మాచర్ల రాజు, గాలి మధువరం, ఎస్. మరియదాసు, మంద కనకయ్య, అందుగల చరణం, పసుపులేటి అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

- కార్స్ సంస్థ ఆధ్వర్యంలో కార్స్ పాఠశాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎక్స్ ఏపీజీ రూత్ బనియన్, తాళ్లూరి అమర్నాథ్, స్కూల్ హెచ్ఎం లత, రెంటచింతల ఏపీవో వి రవి, పిడుగురాళ్ల ఏపీవో వేల్పుల సంతోష్, ఎమ్మార్పీస్ టౌన్ అధ్యక్షుడు గడ్డం సామేలు, తాళ్లూరు చందు, రాయపాటి ఇస్రాయేలు, దయామణి, వై. సునీత నివాళులర్పించారు.
- పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎస్ఐలు మోహన్, శివనాగరాజు నివాళులర్పించారు. జిల్లా ఎమ్మెస్పీ కార్యదర్శి మాతంగి సత్యానందం, మీసాల బాబు మాదిగ, దేవరకొండ సుశీల, వడ్లమూడి కోటేశ్వరి, ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ తన కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. డీటీ వాణి, రమణ, ఆర్ఐ అనిల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, సర్వేయర్ ఆదినారాయణ, వీఆర్ఓలు ఆరుముళ్ళ నాగేశ్వరరావు, వీఏఓలు శ్రీనివాసరావు తదితరులున్నారు.



జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎస్ఐలు మోహన్, శివనాగరాజు నివాళి



పిడుగురాళ్లలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ నివాళి



జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తహసీల్దార్ కిరణ్ కుమార్, సిబ్బంది నివాళి



జగ్జీవన్ రామ్, అంబేద్కర్ చిత్రపటాలకు పిడుగురాళ్ల వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి



నారాయణపురంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి



జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి మాచవరం రెవెన్యూ సిబ్బంది నివాళి

మిర్చి, వరి కల్లాల పరిశీలన



రెంటచింతల: ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల పంటలను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో ఆయన మిర్చి, వరి కల్లాలను సందర్శించారు. వర్షాలు కురిసిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యం , మిర్చిని రంగు మారకుండా వెంటనే ఆరబెట్టుకోవాలన్నారు. ధాన్యం, మిర్చి పంటలు రంగు మారితే నాణ్యత తగ్గి గిట్టుబాటు ధర లభించదన్నారు.